# Telugu Paper - II

**Time : $2\frac{1}{2}$ Hours ]** **PARTS - A & B** **[ Max. Marks : 50**

**Time : 2 Hours ]** **PART - A** **[Marks : 30**

## మొదటి భాగము

**అ) ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 10 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** **5**

1. పార్వతీశం దృష్టిలో లక్ష్మీప్రసన్నత వలన కలిగే లాభాలేమిటి ?
2. పార్వతీశం రైలు ప్రయాణంలోని ఒక హాస్యస్ఫోరక సన్నివేశాన్ని వివరించుము.

**ఆ) ఈ క్రింది వానిలో ఒక పాత్ర స్వభావాన్ని గూర్చి 6 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** **3**

3. చెన్నపట్నం సత్రంలోని నల్లబ్రాహ్మణుడు.
4. కొలంబోలోని కుంభకోణం పెద్దమనిషి.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకున్నదేమిటో 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** **3**

5. పార్వతీశం తన సామానును అలారం గొలుసుకు కట్టడం ద్వారా మీరేమి గ్రహించారు ?
6. థామస్ కుక్ కంపెనీవారు పార్వతీశానికి కల్పించిన సదుపాయాలను బట్టి మీరేమి గ్రహించారు ?

## రెండవ భాగము

**అ) ఈ క్రింది సన్నివేశాలలో ఒకదానిలో మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** **3**

7. ఇంగ్లండు ప్రయాణానికి ముందు ఏర్పాట్లు చేసుకున్న పార్వతీశం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు ?
8. బేసిన్ బ్రిడ్జి స్టేషనులో టిక్కెట్ కలెక్టర్ స్థానంలో మీరుంటే ఏం చేసేవారు ?

**ఆ) ఈ క్రింది సంఘటనలలో ఒకదానిని 6 వాక్యాలకు మించకుండా పూరించండి.** **3**

9. రైలు వచ్చి ఆగీ ఆగడంతోనే పార్వతీశం ఎదురుగా ఉన్న పెట్టెలోకి ................. తరువాత చూసుకోవచ్చని ముందు రైలెక్కాడు.
10. పార్వతీశం ఒక చేత్తో కత్తి పుచ్చుకున్నాడు. ...................... ఇవాళ లేచినవేళ మంచిదే అనుకొన్నాడు పార్వతీశం.

**ఇ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన పదిహేను వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** **5**

11. చదువుల పండుగ
12. ఎయిడ్స్ వ్యాధి – నివారణ
13. కంప్యూటర్ విద్య

**ఈ) ఈ క్రింది వానిలో ఒక అంశంపైన లేఖ వ్రాయండి.** **5**

14. మీ గ్రామ సమస్యను గూర్చి పత్రికా సంపాదకునకు లేఖ.
15. మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ (రిపబ్లిక్ దినోత్సవ) వేడుకలను గూర్చి మీ తండ్రికి లేఖ.
16. మీరు ఇష్టపడే కవిని (నచ్చిన కవిని) గురించి మీ మిత్రునికి లేఖ.

**ఉ) ఈ క్రింది జాతీయాలలో మూడింటిని సొంతవాక్యాలలో ప్రయోగించండి.** **3**

17. ఆరు నూరైనా 18. కత్తిమీద సాము 19. తామర తంపర 20. పెనవేసుకొను 21. పుస్తకాల పురుగు

Time : $\frac{1}{2}$ Hour ] **PART - B** [Max. Marks : 20

## మొదటి భాగము

**అ) ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులలో అగ్రగణ్యుడు. వీరి ఆస్థానంలో అష్టదిగ్గజములనే పేరుతో ఎనిమిదిమంది కవి పండితులుండేవారు. వారిలో అల్లసాని పెద్దన మొదటివాడు. ఈయన మనుచరిత్ర అను ప్రబంధమును వ్రాశారు. శ్రీకృష్ణదేవరాయలు తాను స్వయంగా కవి. ఆయన "ఆముక్తమాల్యద" అను ప్రబంధాన్ని వ్రాశారు. దీనికి 'విష్ణుచిత్తీయము' అను నామాంతరము కలదు. ఈయన ఆస్థానంలో "వికటకవి" అను పేరుగాంచిన తెనాలి రామకృష్ణకవి 'పాండురంగమాహాత్మ్యము' అను గ్రంథాన్ని వ్రాశాడు.

ప్రశ్నలు :

1. పెద్దన వ్రాసిన ప్రబంధమేది ?
2. ఆముక్తమాల్యదకు గల మరియొక పేరేది ?
3. అష్టదిగ్గజములు ఎవరి ఆస్థానంలో వెలుగొందారు ?
4. తెనాలి రామకృష్ణుడు వ్రాసిన గ్రంథమేది ?

**ఆ) ఈ క్రింది పద్యాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

పూజ కన్న నెంచ బుద్ధి ప్రధానంబు
మాట కన్న నెంచ మనసు దృఢము
కులము కన్న మిగుల గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ ! వినురవేమ!

ప్రశ్నలు :

5. పూజకంటే ముఖ్యమైనది ఏది ?
6. మాటకంటే దృఢమైనది ఏది ?
7. కులము కంటే ప్రధానమైనది ఏది ?
8. ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

## రెండవ భాగము

**అ) ఈ క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చి వ్రాయండి.** 2

9. ఇంద యుండిన అగ్ని భయంబు సంశయితంబు.
10. బేలా! ధనుర్బాణపాణినై నీచెంత నేనుంటిని గదా, నీకేల భయము ?

**ఆ) ఈ క్రింది వాక్యాల్లో క్రియను మార్చి, వ్యతిరేకార్థక వాక్యాలుగా వ్రాయండి.** 2

11. ప్రభుత్వానికి డాలర్లు అవసరం.
12. నన్ను ముందుకు నెట్టారు.

**ఇ) ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చండి.** 2

13. "నేను మా వూళ్ళో నాల్గవ తరగతి దాకా చదివాను" అని లక్ష్మీబాయి తన ఆత్మకథలో వ్రాసుకొన్నది.

**ఈ) ఈ క్రింది వాక్యంలో గీతగీసిన మాటను ప్రధానంగా చేస్తూ, వాక్యాన్ని తిరగ వ్రాయండి.** 1

14. ఈనాటికీ <u>ఆయన చదువుకోని జ్ఞాని</u> అని అనుకుంటాను.

**ఉ) ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి.** 1

15. వివిధ కవులచే సుభాషితాలు రచింపబడ్డాయి.

**ఊ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి.** 1

16. లక్ష్మీబాయి గుంటూరు వచ్చింది. లక్ష్మీబాయి శారదానికేతన్‌లో చేరింది.

**ఋ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి.** 1

17. కృష్ణుడున్న త్రాసు పైకి లేవలేదు. జనం ఘొల్లున నవ్వుతున్నారు.

**ౠ) ఈ క్రింది వానిలో రెండు జాతీయాలను వివరించండి.** 2

18. ప్రియభాషలు 19. విచ్చలవిడి 20. ఆపద్ధర్మం